# నేడు ప్రజా ఆశీర్వాద సభ

- భారీ జనసమీకరణపై ఎమ్మెల్యే దృష్టి
- కల్వకుర్తిలో ఏర్పాట్లు పూర్తి చేసిన నాయకులు
- హాజరుకానున్న ముఖ్యమంత్రి కేసీఆర్



కొనసాగుతున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు

కల్వకుర్తి, నవంబర్ 18: ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఆదివారం కల్వకుర్తిలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్నారు. మధ్నాహ్నం 3గంటలకు ప్రారంభమయ్యే ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కల్వకుర్తి–పాలమూరు ప్రధాన రహదారిలో కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ సర్వే నెంబర్ 99లో డబుల్ బెడ్రూం ఇళ్ల సమూహం పక్కన ప్రజా ఆశీర్వాద సభను ఏర్పాటు చేస్తున్నారు. సభ నిర్వహణ కోసం దాదాపు 8ఎకరాల స్థలాన్ని చదును చేశారు. పెద్ద సంఖ్యలో జనాన్ని సమీకరించేందుకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, 7 మండలాల నుంచి జనాన్ని సమీకరించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. సభాస్థలంలో దాదాపు 20వేల కుర్చీలను ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. కల్వకుర్తిలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు వివరించానున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తికి సాగునీరు అందుతుండటంతో రైతుల జీవితాల్లో వచ్చిన గణనీయమైన మార్పులను ప్రజలకు వివరించనున్నారు. పాలమూరు– రంగారెడ్డి పథకంతో కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు. విద్య, వైద్యం, సాగునీరుతో పాటు, సంక్షేమ పథకాలను వివరించనున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను పెద్ద మెజార్టీతో గెలిపించేందుకు కారుగుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరనున్నారు. సభ ఏర్పాట్లను శనివారం నుంచి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పర్యవేక్షిస్తున్నారు. డీఎస్పీ పార్థసారథితో పాటు పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**సభను విజయవంతం చేయాలి..**

ముఖ్యమంత్రి హాజరుకానున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి బహిరంగ సభకు హాజరవుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రత్యక్షంగా వీక్షించి వారి మాటలను నేరుగా వినేందుకు సభకు హాజరుకావాలని కోరారు. సభకు హాజరయ్యే ప్రజలకు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. గ్రామాల వారీగా ప్రజలు సభకు హాజరయ్యేందుకు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని మున్సిపల్ చైర్మన్ సంతోషం వ్యకం చేశారు. సభ విజయవంతానికి ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్త పూర్తి స్థాయిలో పనిచేయాలని కోరారు.

## నేడు లక్ష మందితో కేసీఆర్ సభ



వెల్దండలో విలేకరులతో మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ నవంబర్ 18: నేడు కల్వకుర్తిలో లక్ష మందితో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వెల్దండ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాస్కర్‌రావు, సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ నర్సింహ ముదిరాజు, జైపాల్‌నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, శంకర్ నాయక్, భీమయ్యగౌడ్, దేవేందర్, వెంకట్‌ముదిరాజు, శ్రీశైలం, శ్రీను, ప్రసాద్, బాలకృష్ణ, బాల్‌రాజు, రాజు ఉన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రచార జోరు



వెల్దండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వెల్దండ, నవంబర్ 18: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్, తిమ్మినోనిపల్లి, అజిలాపూర్, కొట్ర, చౌదర్‌పల్లి, రాచూర్‌లో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ పార్టీ ప్రచార కరపత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కల్వకుర్తికి వెళ్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దాపూర్ గేటు వద్ద వాహనం నిలిపి ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ముసలవ్వను కోరారు. కార్యక్రమంలో పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, కొట్ర ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, యాదగిరి, ఆనంద్,శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాలరాజు, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, మట్టపర్వతాలు గౌడ్ పాల్గొన్నారు.

## సీఎంగా.. కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యం

- ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్



ఆమనగల్లు మున్సిపాలిటీ కాటన్‌మిల్లులో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

ఆమనగల్లు, నవంబర్ 18 : కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని ఏఎంసీ వైస్‌చైర్మన్ తోట గిరి యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఎనుమల్ల రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు, మ్యానిఫెస్టో ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నది ఒక్క కేసీఆర్ ప్రభుత్వమేనని , ప్రజలందరూ సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారాని ప్రతి పక్ష నాయకుల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్ కమఠం రాధమ్మ, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కోట శ్రీనివాస్, వస్పుల సాయిలు, గుత్తి బాలస్వామి, జంతుక అల్లాజీ, ఉప్పల రాములు, తల్లోజు రామకృష్ణ, ఎంగలి రఘు, కమఠం వెంకటయ్య, జహంగీర్, జయరాం, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ రమేశ్ నాయక్, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు కొమ్ము ప్రసాద్, డేరంగుల వెంకటేశ్, కంబాలపల్లి రమేశ్, జంతుక కిరణ్, చలీచీమల సతీశ్, లండం యాదయ్య, నూతనగంటి భాస్కర్, డొక్క పురుషోత్తం, సైదులు పాల్గొన్నారు.

**విఠాయిపల్లిలో ఇంటింటి ప్రచారం**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లిలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు బన్నే శేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కంబాలపల్లి సాలయ్య, కంబాలపల్లి రమేశ్, చంద్రునాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట ముంచుతరు

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- బీఆర్‌ఎస్‌లోకి కొండ్రిగానిబోడు తండా కాంగ్రెస్ కార్యకర్తలు



కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, నవంబర్ 18: కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట ముంచుతారని, ఆ పార్టీ ప్రకటించిన గ్యారెంటీలకు వారంటీ లేదని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, కొండ్రిగానిబోడు తండా ఉప సర్పంచ్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో వార్డు సభ్యుడు రాజునాయక్, దేవ్‌సింగ్, రాజు, రవీందర్, గణేశ్, రాము, సేవ్యా, హన్మానాయక్‌తోపాటు మరో 15 మంది కాంగ్రెస్ కార్యకర్తులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్ తులసీరాంనాయక్, నాయకులు గంప శ్రీను, హర్యానాయక్, రామచంద్రయ్య, రమణ, రామకృష్ణ, గణేశ్, జంగయ్య, శ్రీను, అంజి, సురేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## జైపాలుడికి జై కొట్టిన రాజీవ్‌నగర్ తండా

ఆమనగల్లు, నవంబర్ 18: గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజనుల గోస తీర్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఓ కల్యాణమండపంలో మాడుగుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ తండా గిరిజన నాయకులు దాదాపు 100 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ రైతుబంధు సమితి సమన్వయ సమితి అధ్యక్షుడు ధర్మారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బట్టు భూపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ , ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఆమనగల్లు పట్టణంలో చిరువ్యాపారస్తుల చిరకాల కోరిక షాపింగ్ కాంప్లెక్స్ ఎలక్షన్‌ల తర్వాత నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, బట్టు ధర్మారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బట్టు భూపతి రెడ్డి , జిల్లా గంథ్రాలయ సంస్థ డైరెక్టర్ కమఠం రాధమ్మ, నాగిళ్ల మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, ఏఎంసీ డైరెక్టర్ సుభాశ్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

**కడ్తాల్ మండలంలో..**



కడ్తాల్ : చరికొండలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కడ్తాల్, నవంబర్ 18: నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఓటర్లను కోరారు. శనివారం మండలంలో ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. బీఆర్‌ఎస్ పథకాలను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. చరికొండలో బీఆర్‌ఎస్ నాయకులు గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలతోపాటు మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ జైపాల్‌యాదవ్‌ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఓటేస్తే పాత రోజులు మళ్లీ వస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, ఉప సర్పంచ్ నరేశ్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు జంగయ్యగౌడ్, నాయకులు నర్సింహగౌడ్, యాదయ్య, గోపాల్, నరేశ్, దర్గయ్య, శ్రీను, మహావీర్, వెంకటయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

కల్వకుర్తి, నవంబర్ 18: కల్వకుర్తి పట్టణంలో శనివారం నిర్వహించిన కల్వకుర్తి తాలూకా స్థాయి ముదిరాజ్ (సేవకుల) ఆత్మీయ సమ్మేళనం విజయవంతమైంది. సమావేశంలో ముదిరాజ్ కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా భవిషత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకలు యాదగిరి, రాజు,శ్రీను, సుధాకర్, రామ్మూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.